## వర్షాకాలం నాటికి పూడికతీత పనులు పూర్తి చేయాలి

**మేయర్ గుండు సుధారాణి**

నాలా పూడికతీత పనులు పరిశీలిస్తున్న మేయర్

వరంగల్, మే 9: నగర పరిధిలోని నాలాల పూడికతీత పనుల్లో వేగం పెంచి వర్షాకాలం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్, భద్రకాళీ నాలాల్లో కొనసాగుతున్న పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బొందివాగు, నయీంనగర్, అలంకార్ బ్రిడ్జి, జూపార్క్ నాలా, తిరుమల బార్ జంక్షన్, రైల్వేగేట్, శివనగర్, శాకరాశికుంట నాలాలతోపాటు నగరంలోని అన్ని నాలాల పూడికతీతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ శ్రీనివాస్, ఏఈలు ముజామిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం మేయర్ బల్దియా కార్యాలయంలో ఇంజినీరింగ్, స్మార్ట్‌సిటీ అధికారులతో సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకం జల్ హీ అమృత్ 2.0లో లక్ష్యాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా గ్రేటర్ కార్పొరేషన్‌కు రూ. 3 కోట్లు కేటాయించారన్నారు. అందులో రూ. 2.10 కోట్లు మంజూరు చేశారన్నారు. 5, 15 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్ఎఫ్‌టీపీలలో మానిటరింగ్ సిస్టమ్‌తోపాటు ఎస్‌టీపీ భవనాలపై సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రోజూ 70 కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే యూనిట్ ఏర్పాటు చేస్తే 15 ఎంఎల్‌డీ ప్లాంట్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. మురుగు నీటిని శుద్ధి చేసి పరిశ్రమలకు రీయూజ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్మార్ట్ సిటీ పీఎంసీ ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

## సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

నర్సంపేట, మే 9: ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సాయంత్రం పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత సైన్యానికి మద్దతుగా కొవ్వొత్తులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. వరంగల్ రోడ్డులో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద భారత ఆర్మీకి మద్దతుగా, అమర జవాన్ కుటుంబాలకు అండగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులను భారత సైన్యం మట్టుబెట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకుడు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, సదానందం, ప్రవీణ్, ప్రసాద్, స్వామి, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, గంధం చంద్రమౌళి, నాయకులు అనిల్, పైస ప్రవీణ్‌కుమార్, వేణుచంద్, దేవోజు హేమంత్, బీరం అనంతరెడ్డి, నల్లా రవీందర్, సతీశ్, యువజన, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా సన్న బియ్యం దందా

- కాంటా కొడుతున్న రేషన్ డీలర్లు
- సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ దాడులు
- 200 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

దేశాయిపేటలో వాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఇన్‌స్పెక్టర్ వసంత్‌కుమార్, శ్రీనివాస్

హనుమకొండ బొక్కలగడ్డలోని రేషన్ షాపునకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న బియ్యం వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు

ఖిలావరంగల్, మే 9: రేషన్ బియ్యం పంపిణీలో కొంతమంది డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కాంటాపై గన్నీ సంచులతో పాటు బియ్యం పోసి లబ్ధిదారులకు మూడు కిలోల వరకు తక్కువగా ఇస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో క్వింటాళ్ల కొద్దీ బియ్యాన్ని దొడ్డిదారిన తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సివిల్ సప్లయ్ అధికారులు వదిలేస్తుండడంతో స్టేట్ సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిఘా పెట్టి కొరఢా ఝుళిపిస్తున్నారు. శుక్రవారం స్టేట్ సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జాటోత్ వసంత్‌కుమార్, గుండ్రపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒకేరోజు వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లో నాలుగు చోట్ల దాడులు చేసి భారీగా సన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దేశాయిపేటలో లెంకలపల్లి శ్రీనివాస్ 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వ్యాన్‌లో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. అలాగే, హనుమకొండ బొక్కలగడ్డలో టీ సుభద్రకు చెందిన రేషన్ షాపులో 150 క్వింటాళ్ల బియ్యాన్ని గన్నీ బ్యాగ్‌ల నుంచి తెల్ల సంచుల్లో నింపి టాటాఏస్ వాహనంలో లోడ్ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా సీజ్ చేశారు. వ్యాపారులు లెంకలపల్లి శ్రీనివాస్, డ్రైవర్ కుంభోజి నరేశ్, బొక్కలగడ్డకు చెందిన చిన్నాల సంపత్, నయీంనగర్‌కు చెందిన కనపర్తి కోటేశ్వర్‌రావుతోపాటు షాపు నంబర్-32 నిర్వాహకురాలు సుభద్ర, సదానందంపై కేసులు నమోదు చేసి షాపును సీజ్ చేశారు.

**నామమాత్రపు తనిఖీలు**

జిల్లాలో సివిల్ సప్లయ్, లీగల్ మెట్రాలజీ అధికారులు నామమాత్రంగా తనిఖీ చేపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఖిలావరంగల్, వరంగల్ మండలాల్లోని కొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు కాంటా కొడుతున్నా, బియ్యం దందా చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారనే ఆరోపణలున్నాయి. ఇటీవల కాలంలో స్టేట్ సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్, వరంగల్ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడుల్లోనే బియ్యం నిల్వలు బయటపడుతున్నాయని, అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారని, ఫలితంగా పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బొక్కలగడ్డలో సీజ్ చేసిన రేషన్ షాపు

ఎమ్మెల్సీ కవితకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

## జాతరకు రావాలని కవితకు ఆహ్వానం

కాశీబుగ్గ, మే 9: ఈ నెల 12న నిర్వహించనున్న ఆదివాసీ ఎరుకల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ జాతరకు రావాలని ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ కోరారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, ఉపాధ్యక్షులు కెమసారం, నాగుల శ్రీరాం, ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, మానుపాటి రమేశ్, కేతిరి భిక్షపతి, పల్లకొండ భాస్కర్, పాలకుర్తి సురేశ్, పాలబాబు, మేడ బంగారయ్య, పాలకుర్తి ప్రమీల, సరోజన పాల్గొన్నారు.

పెద్దికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఆహ్వానం

నర్సంపేట, ఏప్రిల్ 9: హనుమాన్ మహాయాగ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి నర్సంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు. పట్టణంలోని సర్వాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు హనుమాన్ మహాయాగ మహోత్సవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోతిరెడ్డి నర్సింహరెడ్డి, కూచన రాజు, బుద్దె లక్ష్మీనారాయణ, దుబ్బాక నర్సింహారెడ్డి, ఎర్రబెల్లి మల్లయ్య, బోలువద్దు కుమార్ పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**గోదాం కావలెను**

★పెద్దవంగరలోని మన గ్రోమోర్ సెంటర్‌కు పర్మినెంట్ గోదాం కావలెను. 1500-2000 Sq.fts గలది పెద్దవంగర మేన్ రోడ్ పరిధిలో కావలెను. సంప్ర: 9121044072, 91001007590.
NTW-337013

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

### ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

నెక్కొండ, మే 9: నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి కె.అనురాధ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆమె బొల్లికొండలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, తోపనపల్లిలో వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతుల విశిష్ట గుర్తింపు కార్డులు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

### నేడు 'డయల్ యువర్ డీఎం'

నర్సంపేట, ఏప్రిల్ 9: నర్సంపేట డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి తెలిపారు. నేడు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రయాణికులు 7382926166కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సంపేట, మే 9: పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ విజయ భాస్కర్‌రావు తెలిపారు. నేడు ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు వల్లభ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నర్సంపేట పట్టణంలో సరఫరాకు అంతరాయం అలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలావరంగల్, మే 9: లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక, శిక్షణ కోసం అర్హుల నుంచి ఈ నెల 17లోగా దరఖాస్తులు కోరుతున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. వివరాలకు 9704443746, 9398987337 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

### 'కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'

గీసుగొండ, మే 9: కీర్తినగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని హౌసింగ్ బోర్డు భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కీర్తినగర్ హౌసింగ్ బోర్డు కాలనీకి తాను అధ్యక్షుడినని బొమ్మినేని తిరుపతిరెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి హౌసింగ్ బోర్డు కాలనీలో ఎంఐజీ, ఎల్ఐజీలోని కొన్ని భవనాల యజమానులు స్థానికంగా లేకపోవడంతో వారి సంతకాలను ఫోర్జరీ చేసి, కొంతమందితో కలిసి తప్పుడు పత్రాలు సృష్టించి కాలనీ భూములు, భవనాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని వాపోయారు. తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## దవాఖానను తనిఖీ చేసిన రాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్

- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- పలువురికి షోకాజ్ నోటీసులు జారీ

మెడికల్ షాపును తనిఖీ చేస్తున్న కిరణ్‌కుమార్

వర్ధన్నపేట, మే 9: బ్లడ్ స్టోరేజీ నిర్వహణపై కేంద్ర డ్రగ్స్, విజిలెన్స్ అధికారి కిరణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితోపాటు మండలకేంద్రంలోని పలు మెడికల్ షాపులను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ స్టోరేజీ కేంద్రానికి సంబంధించిన లైసెన్స్‌ను రెన్యువల్ చేయకపోవడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, బ్లడ్ బ్యాంకులో ఫ్రీజర్ కూడా నిరుపయోగంగా ఉండడంతో సిబ్బంది, అధికారులను మందలించి, షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి అధికారులు నిత్యం దవాఖానలను సందర్శించి మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని అపోలో మెడికల్ షాపు, ప్రైవేటు ఆసుపత్రి మెడికల్ షాపులను తనిఖీ చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లైసెన్స్ లేకుండా ఔషధాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

రాయపర్తి/వర్ధన్నపేట, మే 9: పశువుల ఆరోగ్యంపై పశు పోషకులు, రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక బయాలాజికల్ పరిశోధన కేంద్రం ఉపసంచాలకులు డాక్టర్ విజయ ప్రవీణ అన్నారు. రాయపర్తిలోని పశు వైద్యశాలలో నిర్వహిస్తున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. పశు పోషకులు విధిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఆమె వెంట వెటర్నరీ జేడీ ఎం.బాలకృష్ణ, ఏడీ నాగమణి, సిబ్బంది మక్బూల్, వెంకటయ్య, సుమన్ జిత్ర, తౌటు గణేశ్, సంగి కపిల్ ఉన్నారు. అలాగే, వర్ధన్నపేట సమీపంలోని జగ్గిపేట గోశాలలో జిల్లా పశువైద్యాధికారి బాలకృష్ణ, పశువ్యాధి నిర్ధారణ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ నామణితో కలిసి ఆమె పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధులు రాకుండా వైద్యులు మూగజీవాలకు ముందస్తు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై పశుపోషకులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మండల పశువైద్యాధికారి రాజేందర్ పాల్గొన్నారు.

## డీఈవోను కలిసిన వడుప్సా ప్రతినిధులు

గిర్మాజీపేట, మే 9: ప్రైవేట్ పాఠశాలలు పబ్లిక్ అథారిటీ కిందకు రావని హైకోర్టు ఇచ్చిన ప్రొసీడింగ్ ఆధారంగా ప్రైవేట్ పాఠశాలలు ఆర్టీఐకి ఎలాంటి సమాచారం అంజేయాల్సిన అవసరం లేదని జిల్లా వడుప్సా ప్రతినిధులు శుక్రవారం డీఈవో జ్ఞానేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడుప్సా జిల్లా గౌరవాధ్యక్షుడు ఆడెపు శ్యామ్ మాట్లాడుతూ హైకోర్టు, ఇతర డీఈవోల ద్వారా వచ్చిన ప్రొసీడింగ్స్‌ను డీఈవో పరిశీలించి సానుకూలంగా స్పందించారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి రాగూర్ జ్ఞానేశ్వర్, ముఖ్య సలహాదారులు శ్రీధర్, చక్రపాణి, జిల్లా అకాడమిక్ కన్వీనర్ రాజు, ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, వరంగల్, ఖిలావరంగల్ మండలాల అధ్యక్షులు క్రాంతికుమార్, రవీందర్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ, మే 9: హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి నుంచి వెళ్తున్న 163జీ గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో హైవే పనుల పురోగతిపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. మంచిర్యాల నుంచి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుంచి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జీ గ్రీన్ ఫీల్డ్ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఇప్పటి వరకు చేపట్టిన భూ సేకరణ, రైతులకు పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై చర్చించారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

గీసుగొండ, మే 9: వంచనగిరికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల ఏలియా ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని ఏలియా కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏలియా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి

నర్సంపేట, ఏప్రిల్ 9: రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని నర్సంపేట డివిజన్ హార్టికల్చర్ అధికారి అల్లకొండ జ్యోతి అన్నారు. కమ్మపల్లిలో శుక్రవారం ఆయిల్‌పామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో అంతర పంటగా జనుమును సాగు చేయడం లాభదాయకమన్నారు. త్వరలోనే ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## మానవత్వం చాటిన గురిజాల గ్రామస్తులు

నర్సంపేట, మే 9: ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి భారీ ఆర్థిక సాయం అందించి గురిజాల గ్రామస్తులు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గురిజాలకు చెందిన చిన్నపెల్లి లక్ష్మి-సాంబయ్య దంపతుల కుమారుడు అజయ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్నో దవాఖానలకు తీసుకెళ్లి వైద్య చికిత్సలు అందించారు. ఇటీవల అజయ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చేర్పించారు. సాంబయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందాడు. వారిది నిరుపేద కుటుంబం. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి గొలనకొండ వేణు ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రూప్ ద్వారా విరాళాలు సేకరించారు. 138 మంది నుంచి రూ. 1,11,755 సేకరించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో బాధితుడి తల్లి లక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వీరబోయిన కృష్ణ, ఆముదాల సతీశ్, ఎండీ అక్బర్, బత్తిని ప్రశాంత్ పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు బానిస కావొద్దు: సీఐ

వరంగల్‌చౌరస్తా మే 9: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని మట్టెవాడ సీఐ గోపి అన్నారు. రంగంపేటలో శుక్రవారం రాత్రి పోలీస్ కళాజాత నిర్వహించారు. గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాచారం తెలిస్తే 9712584473కు తెలపాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, మే 9: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ, పాలకుర్తి, పర్వతగిరి, మూడుచెక్కలపల్లి(బాలికలు), నర్సంపేట(బాలురు) గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు అర్హులైన గిరిజన, గిరిజనేతర బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్ వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు పొందగోరు బాలబాలికలు ఈ నెల 15న వరంగల్, యాకూబ్‌పురలోని గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న స్పాట్ కౌన్సిలింగ్‌కు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలను వెంట తీసుకురావాలని వెంకన్న సూచించారు. వివరాలకు 9490957296 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అధికారుల పర్యవేక్షణలో తొలగించిన చెట్టు

## కోటలో చెట్ల నరికివేత

ఖిలావరంగల్, మే 9: విశ్వసుందరీమణులు చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను ఈ నెల 14న సందర్శించనున్నారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను తొలగించడంతోపాటు పారిశుధ్య కార్మికులు రహదారులను శుభ్రం చేస్తున్నారు. ఇంత వరకు భాగానే ఉన్నా.. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు గత బీఆర్ఎస్ సర్కార్ హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటించిన మొక్కలు నేడు వృక్షంగా మారాయి. అయితే, ఆ చెట్టను అధికారుల సమక్షంలోనే తొలగించడంపై ప్రకృతి ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### కొత్తగూడెంలో వివాహిత అదృశ్యం


సింధు(ఫైల్)

సంగెం, మే 9: మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన అల్లాడి రజినీకాంత్ భార్య సింధు శుక్రవారం అదృశ్యమైంది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

### చికిత్స పొందుతూ యువకుడి మృతి

కార్తీక్(ఫైల్)

గీసుగొండ, మే 9: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందినట్లు సీఐ ఏ మహేందర్ తెలిపారు. మండలంలోని చింతలపల్లి రైల్వేస్టేషన్‌కు చెందిన గౌతమ్ కార్తీక్(21) ఈ నెల 8న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ క్రమంలో ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

ఖానాపురం, మే 9: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం ఆమె మండలంలోని మంగళవారిపేట, బుధరావుపేట, ఖానాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు వెల్లడించారు. కానీ, అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.

చెన్నారంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

## రైతు సమస్యలను పరిష్కరించాలి

వర్ధన్నపేట, మే 9: భూ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, తగిన పరిష్కారం చూపాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. మండలంలోని చెన్నారంలో శుక్రవారం జరిగిన భూ భారతి రైతు సదస్సును ఆమె తనిఖీ చేశారు. భూ సమస్యలపై సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించడంతోపాటు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేస్తారన్నారు. అనంతరం కలెక్టర్ చెన్నారంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు ఉన్న వారి ఇండ్లను పరిశీలించారు.

నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

నర్సంపేట, మే 9: నర్సంపేట మహబూబాబాద్ రోడ్డును ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 121లోని ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వెంటనే భూమికి రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, డీబీడీపీఎస్ ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి, మహజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్ కోరారు. ఈ మేరకు ఆక్రమణకు గురవుతున్న భూమి వద్ద శుక్రవారం కలెక్టర్ చిత్రపటాలతో వారు వినూత్నంగా నిరసన తెలిపారు.


అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

## ప్రభుత్వ పథకాల పరిశీలనలో వేగం పెంచాలి

వరంగల్, మే 9: ప్రభుత్వ పథకాల అమలు కోసం చేపట్టిన పరిశీలనలో వేగం పెంచాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాల అర్హుల ఎంపిక పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేసి కలెక్టర్ల లాగిన్లకు పంపించాలన్నారు. రేషన్ కార్డుల కోసం కొత్తగా దరఖాస్తులపై సర్వే ప్రారంభించాలన్నారు. రాజీవ్ యువ వికాసానికి వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ చేసి, సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలన్నారు.

కాంతులీనుతున్న కోటలోని కీర్తి తోరణాల ప్రాంగణం

## సర్వాంగ సుందరంగా కోట ముస్తాబు

ఖిలావరంగల్, మే 09: విశ్వసుందరీమణులు ఈ నెల 14న కాకతీయ హెరిటేజ్ టూర్‌లో భాగంగా కోటను సందర్శించనున్నారు. ఇందులో భాగంగా చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. కీర్తితోరణాల మధ్యనున్న శిల్పసందకు లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో కాకతీయుల కీర్తి తోరణం కాంతులీనింది. శుక్రవారం రాత్రి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె వెంట గైడ్ రవియాదవ్, కేంద్రపురావస్తు శాఖ కోట కోఆర్డినేటర్ కొత్తపల్లి శ్రీకాంత్, సౌండ్ అండ్ షో మేనేజర్ అజయ్, కుడా, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

**రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీ చంద భద్రయ్య తండ్రి శ్రీ చంద రాజయ్య,** (చిరునామా 1) ఇం.నెం.2-4-118/272, బాలాజి ఎన్‌క్లేవ్ సరస్వతి నగర్, ఉప్పల్, హైదరాబాద్-500013. **శ్రీ చంద భద్రయ్య తండ్రి శ్రీ చంద రాజయ్య,** (చిరునామా 2) ఇం.నెం.5-11-698, ఫ్లాట్ నెం.403, కాకతీయ టవర్స్, హన్మకొండ, వరంగల్ జిల్లా-506009. **హామీదారు: శ్రీ చంద లింగ మూర్తి తండ్రి శ్రీ చంద రాజయ్య,** ఇం.నెం.2-5-275, ఫ్లాట్ నెం.503, IOB లైన్, లహరి ప్రంగల్, నక్కలగుట్ట, హన్మకొండ, వరంగల్ జిల్లా-506009.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-03-2025 నాటికి రూ. **73,89,078.69** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో సహా.

**విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

**ఆస్తి-1: శ్రీ చంద భద్రయ్య** కు చెంది ఉండి, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, కాజీపేట్ జాగిర్ రెవెన్యూ గ్రామం వద్ద గల, Kuda లేఅవుట్ DP No.1/2015 యొక్క ప్లాట్ నెం.116 కలిగిన, సర్వే నెం. 458/A/1/1, 458/A/3, 458/A/4, 297 (పాతది), 459/A/3, 459/B/1, 459/B/2, 459/B, 459/B/2/1, 459/A/2, 458/B1, 459/A, 297, 298 (పాతది), 458, 459 (కొత్తది), 297 (పాతది), 459/A (కొత్తది)లో 390 చ.గజాలు లేదా 326.07 చ.మీటర్లు విస్తీర్ణం ఖాళీ ప్లాట్ యావత్తు, ఎస్ఆర్ఓ వరంగల్, 24.03.2016 తేదీనాటి సేల్ డీడ్ నెం.3642/2016 ప్రకారం సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: 40'-00' వెడల్పు రోడ్, ఉత్తరం: ఖాళీ ప్లాట్ 117 మరియు 126, దక్షిణం: ఖాళీ ప్లాట్ నెం.115.
**గూగుల్ కో-ఆర్డినేట్స్ 17.973510.79.5188701**

**రిజర్వు ధర: రూ. 34,81,000/- బయానా: రూ. 3,48,100/- బిడ్ పెంపుదల: రూ. 34,810/-**

**ఆస్తి-2: శ్రీ చంద భద్రయ్య** కు చెంది ఉండి, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, కాజీపేట్ జాగిర్ రెవెన్యూ గ్రామం వద్ద గల, Kuda లేఅవుట్ DP No.1/2015 యొక్క ప్లాట్ నెం.65 కలిగిన, సర్వే నెం. 458/A/1/1, 458/A/3, 458/A/4, 297 (పాతది), 459/A/3, 459/B/1, 459/B/2, 459/B, 459/B/2/1, 459/A/2, 458/B1, 459/A, 297, 298 (పాతది), 458, 459 (కొత్తది), 297 (పాతది), 459/A (కొత్తది)లో 209.75 చ.గజాలు లేదా 175.37 చ.మీటర్లు విస్తీర్ణం ఖాళీ ప్లాట్ యావత్తు, ఎస్ఆర్ఓ వరంగల్, 29-03-2016 తేదీనాటి సేల్ డీడ్ నెం.3895/2016 ప్రకారం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.63, పడమర: ఆస్తి, 40'-00' వెడల్పు రోడ్, ఉత్తరం: ఖాళీ ప్లాట్ 17 మరియు 66, దక్షిణం: ఖాళీ ప్లాట్ నెం.64.
గూగుల్ కో-ఆర్డినేట్స్ 17.973510. 79.5188701

**రిజర్వు ధర: రూ. 18,73,000/- బయానా: రూ. 1,87,300/- బిడ్ పెంపుదల: రూ. 18,730/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 30.05.2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com**

**బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.**

మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://baanknet.com**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.baanknet@psballiance.com**. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx**మరియు **www.unionbankof india.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3**RT**, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు **SR**నగర్, హైదరాబాద్ - 500038, మొబైల్ నం. 9849128898, 8978826188.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-04-2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.